క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ వెల్దుర్తి మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే..



నరసరావుపేట: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడిగా కంపాటి బసవయ్య, మహిళా విభాగ అధ్యక్షురాలిగా ఉప్పుతోళ్ల అరుణ, రైతు విభాగం అధ్యక్షుడిగా పులి సీతారామిరెడ్డి, ఎస్సీ సెల్‌కు పోరుపోగు కిషోర్‌కుమార్, ఎస్టీ సెల్‌కు బాణావత్ శ్రీనివాసనాయక్, మైనార్టీ సెల్‌కు షేక్ గాలీబ్‌సాహెబ్‌ను అధ్యక్షులుగా నియమించారు. అలాగే క్రిస్టియన్ మైనార్టీసెల్‌కు కొమ్ము గిరి, విద్యార్థి విభాగానికి కేతావత్ రవినాయక్, పంచాయతీ రాజ్ వింగ్‌కు కేతావత్ గోవిందనాయక్, ఆర్‌టీఐ వింగ్‌కు మడతల రాజారెడ్డి, వలంటీర్ల వింగ్‌కు బొజ్జా అంజిబాబు, గ్రీవెన్‌సెల్‌కు చిర్రా రామాంజిరెడ్డి, వాణిజ్య విభాగానికి నక్కా శ్రీను, వీవర్స్ వింగ్‌కు లాగా అంజి, వైఎస్సార్‌టీయూసీకి మేడబోయిన పాపారావు, అంగన్‌వాడీ వింగ్‌కు సిలమ్ శ్రీలక్ష్మి అధ్యక్షులుగా నియమితులయ్యారు. కల్చరల్ వింగ్‌కు పిల్లిరాజు, సోషల్ మీడియా వింగ్‌కు కొమ్ము అరుణ్, ఐటీ వింగ్‌కు పార్లపల్లి చినగాలయ్య, డాక్టర్ల వింగ్‌కు తాళ్లపురెడ్డి వెంకటరెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరంకు అక్కం అంజిబాబు, బూత్ కమిటీ వింగ్‌కు పిన్నెల్లి వెంకటలక్ష్మారెడ్డి, పబ్లిసిటీ వింగ్‌కు అధ్యక్షులుగా పులి త్రినాథ్‌రెడ్డి నియమితులయ్యారు.

రామనాథ్‌శర్మకు సత్కారం

మాచర్ల: గురుపౌర్ణమి సందర్భంగా బీజేపీ పట్టణ నేతల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం గురువారం నిర్వహించారు. పల్నాడుజిల్లాలో విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఆచార్య చంద్రమౌళి రామనాథ్ శర్మను ఘనంగా సత్కరించారు. అనంతరం రామనాథ్‌శర్మ విద్యాసేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా నాయకుడు కన్నెగంటి కోటేశ్వరరావు, బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్, పట్టణ అధ్యక్షుడు క్రాంతి, సీనియర్ నేత బి.మస్తాన్‌రావు, ఉపాధ్యక్షుడు మారం వంశీకృష్ణ, కార్యదర్శి ఎ.ఏడుకొండలు, మాజీ కౌన్సిలర్ రామారావు, నాయకులు జి.రామారావు, నిరంజన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల 'బార్' అధ్యక్షుడిగా కుమారస్వామి



పిడుగురాళ్ల: పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో బార్ అసోసియేషన్ నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కమదన కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా పి.భవాని, పి.ఎస్, ప్రధాన కార్యదర్శిగా కోవూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా పి.మాణిక్యం, ట్రెజరర్‌గా ఎం.లోకేశ్వరి, లైబ్రేరియన్‌గా ఎస్.వి.కోటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రక్రియను బార్ అసోసియేషన్ సీనియర్ అడ్వకేట్ డి.చెన్నయ్య నిర్వహించారు. నూతన కమిటీని సీనియర్ అడ్వకేట్ రెడ్డి సాంబశివరావు, న్యాయవాదులు అభినందించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం...

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో రెండవ సారిగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కె.కుమారస్వామిని గురజాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందపాటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కేవీ నాగార్జున, దాసరి చిరంజీవి, శరత్‌బాబు, బండి వీరభద్రుడు, జక్కా చెన్న కేశవరావు, నిమ్మల శ్యామల దేవి, డి. లింగరాజు, కర్రా చిన్న కోటేశ్వరరావు, చాగంటి సురేష్, చల్లా తిరుమల్లేశ్వరరావు, దార్ల కిరణ్ దాస్, సిహెచ్ ఝాన్సీ, చల్లా అనిల్, ఏఎస్ఐ కృష్ణారావు తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి



నరసింహారావు(ఫైల్)

రెంటచింతల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఈ నెల 5వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకులలో ఒకరు బుధవారం రాత్రి మృతి చెందినట్లు యువకుడు తల్లిదండ్రులు వెంకయ్య, కోటేశ్వరి తెలిపారు. గ్రామంలోని ఆంజనేయస్వామి మాణ్యం కాలనీకి చెందిన దాసరి రాజశేఖర్, తాయ నరసింహారావు(20) ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై వేగంగా ఎదురుగా వస్తున్న గుంటూరు – మాచర్ల ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టారు. ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ నరసింహారావు మృతి చెందాడు. దాసరి రాజశేఖర్ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు.



సాయిబాబా విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు



సత్యసాయి ప్రేమ మందిరంలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

- కిటకిటలాడిన సాయిబాబా ఆలయాలు
- ప్రత్యేక పూజలు, అభిషేకాలు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో గురుపౌర్ణమి వేడుకలను గురువారం భక్తులు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పాలువాయి జంక్షన్ వద్ద నున్న షిరిడీ సాయి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఉదయ్‌పాండే ఆధ్వర్యంలో పలు రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయ్‌పాండే మాట్లాడుతూ హిందూమత సంప్రదాయాల ప్రకారం గురు పౌర్ణమి, వ్యాస పౌర్ణమిను చాలా పవిత్రమైన రోజుగా భావిస్తారన్నారు. ఈ రోజు గురు భగవానుడిని, వ్యాస మహర్షిని పూజించేవారికి అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయన్నారు. ఆలయంలో వేలాదిమంది భక్తులకు మహాన్నదానం చేపట్టారు. ఆలయ చైర్మన్ నేతృత్వంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దాచేపల్లిలో...

దాచేపల్లి: గురుపౌర్ణమి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటికిటలాడాయి. గురుపౌర్ణమి నేపథ్యంలో గురువారం దేవాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రధానంగా నడికుడి, నారాయణపురం గ్రామాల్లో సాయిబాబా దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరణ చేసి అభిషేకాలు చేశారు. అనంతరం సాయిబాబా ప్రసాదాన్ని భక్తులకు అందించారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయిబాబా విగ్రహాలను ఊరేగించారు.

పలు గ్రామాల్లో...

పిడుగురాళ్ల రూరల్: గురుపౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లోని బాబా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బ్రాహ్మణపల్లి శివారులోని శ్రీనివాస్‌నగర్‌లో వేంచేసియున్న సాయిబాబా దేవాలయంలో తెల్లవారుజామునుంచే బాబా విగ్రహానికి క్షీరాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వీరాపురం, కోనంకి గ్రామాల్లో వేంచేసియున్న సాయిబాబా దేవాలయాల్లో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



నడికుడి సాయిబాబా దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మాచర్లలో...

మాచర్ల: పట్టణంలో గురుపౌర్ణమి పురస్కరించుకొని పలు సాయిబాబా దేవాలయాల్లో తెల్లవారు ఝాము నుంచి భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. సొసైటీ కాలనీలోని సత్యసాయిబాబా దేవాలయంలో సంధ్యవేళ ఓంకార సుప్రభాతం, నగర సంకీర్తన, పూర్వాక ఏకాదశ రుద్రాభిషేకం ప్రత్యేక అర్చనా కార్యక్రమం జరిపారు. స్వామి వారికి హారతిచ్చారు. ఆధ్యాత్మిక, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30గంటల నుంచి 12.30గంటల వరకు గురుపూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో దాతల ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు.

గీతాగురుజీ ఆధ్వర్యంలో

పట్టణంలోని గుంటూరు రోడ్డులో ఉన్న రామకృష్ణ సేవా సమితి మఠం ప్రాంగణంలో గీతా గురూజీ పందిరి శ్రీశైలం ఆధ్వర్యంలో గురు పౌర్ణమి ఉత్సవాలు జరిగాయి. ముప్పవరపు గాంధీ, సీతమ్మ, సూరె యలమంద, నాగలక్ష్మి, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, శిరీష, పోలిశెట్టి పిచ్చయ్య, అనసూర్య, ఆత్మకూరి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి మందిరంలో...

విజయపురిసౌత్: స్థానిక శ్రీ సత్యసాయి ప్రేమ మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను ఆలయ ధర్మకర్త కె.శ్రీహరి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.అర్చకులు హనుమంతా చారి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5:15 గంటలకు కాకడ హారతి, 6 గం.లకు శ్రీ షిరిడీ సాయిబాబా వారికి మంగళ స్నానం, ఉదయం 10 గంటలకు స్వామి వారిని పల్లకిలో గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. పద్మావతీ భజన మండలి,సీతారామ భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏకాహం నిర్వహించారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం భజన మండలి సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. రిటైర్డ్ తహసీల్దార్ పి.నర్సింహారావు, ఇరిగేషన్ డీఈ ఎన్.స్వరూపరాణి ,జేఈలు హిమబిందు, వెంకట సుబ్బయ్య, ఆలయ కమిటీ సభ్యులు జానా రెడ్డి, జి.సాయిరాం, రాజేష్, రామకష్ణ, పవన్, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

గురజాల: నగర పంచాయతీలోని శ్రీ షిరిడీ సాయి ప్రేమ సుధా మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. స్వామి వారికి పలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వేకువ జాము నుంచి భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి వాహనంపై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. స్వామివారికి నీటిని వారుగా పోసి మహిళలు స్వాగతం పలికారు. మహిళలు కోలాటం మధ్య స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.



పాలువాయి జంక్షన్‌లో పూజలు అందుకుంటున్న షిరిడీ సాయిబాబా



శ్రీనివాసనగర్‌లోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

మాచర్ల: పత్తి ఫ్యాక్టరీలోని సత్యసాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని హారతి పట్టారు. ఆలయ అర్చకుడు మారుతి, దేవాలయ కమిటీ నిర్వాహక అధ్యక్షుడు కొత్త మాసు వీరాంజనేయులు పూజలు నిర్వహించారు. గురుపూజోత్సవం ప్రత్యేకతను భక్తులకు వివరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

తల్లిదండ్రుల సమావేశాలతో మంచి ఫలితాలు

రెంటచింతల: పాఠశాలలలో నిర్వహిస్తున్న తల్లిదండ్రుల సమావేశం కారణంగా తల్లిదండ్రులకు వారి పిల్లలు చదువున్న పాఠశాల ఉపాధ్యాయులతో సానుకూల సంబంధాన్ని పెంచుకోవడం వలన మంచి విద్యా ఫలితాలు సాధించవచ్చని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ కరస్పాండెంట్ రె.ఫాదర్ గోవిందు బాలస్వామి, తహసీల్దార్ దొప్పలపూడి మేరి కనకం, ఎంఈఓ–2 వై.శివనాగేశ్వరరావు, హెచ్‌ఎం దుర్గాప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, పీహెచ్‌సీ మాజీ చైర్మన్ బి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెంటచింతల: అజ్ఞానాన్ని తొలిగించి జ్ఞాన జ్యోతిని వెలిగించేవారే గురువులని ఏపీ శిల్పారామ చైర్‌పర్సన్ చేర్రెడ్డి మంజులారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలు, తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్, ప్రిన్సిపాల్ మోహన్, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కారెంపూడి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా పాఠశాలల అభివృద్ధి పట్ల శ్రద్ధ పెట్టాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. కారెంపూడిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ మీట్, టీచర్స్ మీట్ 2.0లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ వస్‌పాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ రవికుమార్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సెయింట్ జోసఫ్స్ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి

మాచవరం: విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని ఎంఈఓ డి.శ్రీధర్ అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల నందు మెగా టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం గురువారం నిర్వహించారు.

- మండలంలోని కొత్త గణేశునిపాడు ఎంపీపీ స్కూల్‌లో గ్రామానికి చెందిన కాంద్రగుంట శ్రీనివాసరావు ఒక్కో విద్యార్థికి రూ.1400 విలువ గల స్టడీ మెటీరియల్ అందించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, పేరెంట్స్ కమిటీ చైర్మర్లు , ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

గురజాల: ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రవి తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మెగా పేరెంట్–టీచర్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని గుడ్ న్యూస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ అనంత కృష్ణ పాల్గొన్నారు.



నడికుడి రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతున్న ప్రయాణికులు

ప్రాణాలు పోతున్నా.. పట్టాదా?

రైల్వే శాఖ, అధికారులు ఎంత చెబుతున్నా కొందరు ప్రయాణికుల తీరు మారడం లేదు. ప్రమాదమని తెలిసీ రైలు పట్టాలను దాటేస్తున్నారు. నడికుడి రైల్వే స్టేషన్‌లో ఎక్కువగా రెండో నెంబర్ ప్లాట్ ఫారం మీదే రైళ్లు ఆగుతాయి. దీంతో ఒకటో నెంబర్ ప్లాట్ ఫారం నుంచి రెండో నెంబర్ ప్లాట్ ఫారంకు వెళ్లేందుకు ప్రయాణికులు ప్రమాదకరంగా పట్టాలను దాటుతున్నారు. మెట్ల మార్గం, లిఫ్టు సౌకర్యం ఉన్నప్పటికీ త్వరగా వెళ్లేందుకు పట్టాలు దాటుతూ ప్రమాదాల్లో పడుతున్నారు. గతంలో పట్టాలు దాటుతూ ప్రమాదాలకు గురైన ఘటనలు ఇక్కడ జరిగాయి. రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – దాచేపల్లి

వ్యవసాయ శాఖ మంత్రిగా అచ్చెన్నాయుడు విఫలం

వైఎస్సార్ సీపీ వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అశోక్‌కుమార్



పిడుగురాళ్ల: రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా కింజరపు అచ్చెన్నాయుడు వివిధ పంటలకు మద్దతు ధర కల్పించడంలో గానీ, పంట నష్టపోయినటువంటి రైతులను ఆదుకోవడంలో విఫలం చెందారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ధాన్యం రైతులకు ఇప్పటి వరకు ధాన్యానికి సంబంధించినటువంటి డబ్బును చెల్లించలేదని, తద్వారా అనేక మంది రైతులు ఆకలి బాధతో ఇబ్బంది పడుతున్నారన్నారు. అదేవిధంగా మిర్చికి సంబంధించి మద్దతు ధర లేకపోవడం వలన మిర్చి పండించే రైతులు ఈ సంవత్సర కాలంలో తీవ్రంగా నష్టపోయారన్నారు. పండించిన రైతులు గిట్టుబాటు ధరకు మామిడి పంటను కొనాల్సిన ప్రభుత్వం ఎక్కడ కూడా మామిడి రైతులను ఆదుకున్న పరిస్థితి లేదని ఆయన తెలిచేయశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం మాట్లాడిన తర్వాతే హడావుడిగా నామమాత్రపు లేఖను కేంద్ర ప్రభుత్వానికి రాస్తున్నారని దుయ్యబట్టారు. ధాన్యం రైతులకు డబ్బులు చెల్లించకుండా వారిపట్ల నిర్లక్ష్యంగా మంత్రి అచ్చెన్నాయుడు వ్యవహరిస్తున్నాడన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్‌ఎం

మాచర్ల: ఆర్టీసీ ప్రయాణీకుల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం డయల్ యువర్ ఆర్‌ఎం నిర్వహిస్తున్నట్లు మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రయాణీకుల సమస్యలు, సూచనలు తెలుసుకుంటామన్నారు. 9959225432 నెంబరుకు ఫోన్ చేసి సమస్యలు, ఫిర్యాదులు తెలపాలని కోరారు.

ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోరా..!?

రాజుపాలెం: మండలంలోని గత ప్రభుత్వంలో నిరుపేదలకు ఇచ్చిన జగనన్న ప్లాట్లు ఆక్రమణదారులు ఆక్రమించుకుని ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. రెవెన్యూ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పట్టాదారులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ముడుపులు చెల్లించబట్టే పట్టించుకోవడం లేదని పట్టాదారులు వాపోతున్నారు. మండల కేంద్రమైన రాజుపాలెంలో పులిచింతల నిర్వాసిత కేంద్రానికి సమీపంలో 66 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి లే అవుట్ తయారు చేశారు. లే అవుట్ తయారు చేసే సమయంలో సుమారు పది సెంట్లు స్థలంను బడి, గుడి, కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ సెంటర్, హెల్త్ సెంటర్ నిర్మించుకునేందుకు కేటాయించారు. కానీ ఆక్రమణదారులు టీడీపీ నాయకుల అండదండలతో ఆ స్థలంను ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేపట్టారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం నాయకులకు భయపడి ఆ ఇంటి జోలికే వెళ్లడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇంటి నిర్మాణాన్ని ఆపే విధంగా చర్యలు చేపట్టాలని పట్టాదారులు కోరుతున్నారు.

గంగమ్మ తల్లికి ఆషాఢ బోనాలు



అమ్మవారికి పసుపు కొమ్ములను తీసుకొని వస్తున్న మహిళలు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి

పిడుగురాళ్ల: పట్టణంలోని గంగమ్మ తల్లికి గురువారం ఆషాఢ మాసం సందర్భంగా బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గంగమ్మ తల్లికి 108 కిలోల పసుపు కొమ్ములతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 గంటలకు 108 మంది ముత్తయిదువులతో పసుపు కొమ్ములను తీసుకొని శివాలయం వరకు గ్రామోత్సవంగా వెళ్లి ప్రదక్షిణ చేసి తిరిగి గంగమ్మ తల్లి దేవస్థానం చేరుకుని, అమ్మవారికి పసుపు కొమ్ములతో అర్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాల కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన మహిళలు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు నిర్వహించారు.

న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ రూ.10 లక్షలకు పెంచాలి

సత్తెనపల్లి: న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ రూ.10 లక్షలకు పెంచాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరిశేటి వేణుగోపాల్ గురువారం కోరారు. ఈ మేరకు ఏపీ బార్ కౌన్సిల్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బార్ కౌన్సిల్ అడ్వకేట్ డెత్ బెనిఫిట్స్ రూ.10 లక్షలకు పెంపుదల చేయడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ కూడా ఏపీ న్యాయవాదులకు డెత్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు చెల్లించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.